విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02, డిసెంబర్ 2023

అక్రమ కట్టడాలు ఆపాలి..!

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య

విశాలాంధ్ర – నంద్యాల: 54 సర్వే నెంబర్లు అక్రమ కట్టడాలు ఆపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య డిమాండ్ చేశారు. బనగానపల్లెలో పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మండల కన్వీనర్ శివయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సుంకయ్య మాట్లాడుతూ మండలంలో అయ్యప్పస్వామి గుడి దగ్గర గల ప్రభుత్వ భూములను మెకానికులకు ఆటోనగర్ స్థానిక ఎమ్మెల్యే ప్రకటించడం జరిగినది .దీనికి కార్మికులందరూ సంతోషించి ఎమ్మెల్యే కి కృతజ్ఞతగా చెప్పుకొని అక్కడ తమకు కేటాయించిన స్థలాల్లో సొంత డబ్బులతో దాదాపు ఒక్కొక్కరు లక్ష రూపాయల దాకా ఖర్చు పెట్టుకుని షెడ్ల నిర్మాణం ఏర్పరచుకునే తరుణంలో అక్కడికి ఫారెస్ట్ వారు వచ్చి ఇది ఫారెస్ట్ స్థలం అని ఎవరికి కేటాయించేది లేదని అక్కడికి జెసిబి తో వచ్చి ఆ షెడ్ల నిర్మాణాన్ని ఆపేశారు .దానితో రెక్క ఆడితే గాని డొక్కా ఆడని కార్మికులు బిక్క మొహాలు వేసుకొని ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా 54 సర్వే నెంబర్ కూడా ప్రభుత్వ భూమి అయినా కూడా దానిని ఇంతవరకు ఏ పేదవారికి గాని ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు మరి దానిమీద దళారులు పట్టాలు పుట్టించుకొని మెయిన్ రోడ్డు పక్కనే కడుతూ ఉన్నా కూడా ,ప్రభుత్వం వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని మరి ఇక్కడి అక్రమ కట్టడాలు అధికారులకు కనబడడం లేదా లేకుంటే అధికారులు ముడుపులు తీసుకొని కళ్ళు మూసుకొని నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు .ఇక్కడ ఉన్న గ్రామపంచాయతీ అధికారులు అది ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా అక్కడ అక్రమ కట్టడాలు కట్టడానికి పర్మిషన్ ఏవిధంగా ఇచ్చారని ప్రశ్నించారు .దీన్ని వెంటనే స్థానిక ఎమ్మార్వో స్పందించి అక్రమ కట్టడాల ఆపకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ కట్టడాలకు సహకరించిన ప్రభుత్వ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పేదవారికి ఒక న్యాయం ధనికులకు ఒక న్యాయం ఉండకూడదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ ,నాయకులు రవి తది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి- ఏఐటీయూసీ

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న రెగ్యులర్ ఏఎన్ఎం సచివాలయ ఏఎన్ఎం హెల్త్ సెక్రెటరీస్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 3న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి. రఘురాంమూర్తి, కార్యదర్శి రమేష్ బాబులు పిలుపు నిచ్చారు.శుక్రవారం స్థానిక పట్టణంలోని సచివాలయలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయంలో పనిచేసే హెల్త్ సెక్రెటరీస్ అనేక సమస్యలతో పని భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ కి 179 జీవో వెంటనే ఇంప్లిమెంట్ చేసి హెల్త్ అసిస్టెంట్లుగా ప్రమోట్చేయాలన్నారు. బయో మెట్రిక్ సడలింపు లేదా అదర్ ఆప్షన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సెలవులు సచివాలయం ఉద్యోగులకు కూడా వర్తించే విధంగా హెచ్ ఆర్ ఎం ఎస్ లాగిన్ లో పొందుపరచాలని వారు కోరారు. ఆన్లైన్‌యాప్స్, పనిఒత్తిడి పనిభారం తగ్గించాల్సి ఉంది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి నుంచి వర్క్ అలాట్మెంట్‌లో స్పష్టత ఇవ్వాలని కోరారు.సర్వీస్ మేటర్ కి సంబంధించి మేము మెడికల్ ఉద్యోగులగా లేదా ప్రభుత్వ సచివాలయ ఉద్యోగులుగా అనే విషయం పై సరైన స్పష్టత ఇవ్వాలని జిల్లాలోని ప్రతి ప్రోగ్రాం ఆఫీసర్ నుంచి వచ్చేటటువంటి మెమోలు సోకాజ్ నోటీసులు, సస్పెన్షన్ ఆర్డర్స్ మానసిక ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు.వీటిని వ్యతిరేకిస్తూ జరిగే రాష్ట్ర సదస్సులో చర్చించుకుని నిర్ణయం తీసుకుని ఆ దిశగా ప్రభుత్వంతో చర్చలు జరిపి పరిష్కారం చేసుకొనుటకై గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం / హెల్త్ సెక్రెటరీస్ డిసెంబర్ నెల 3వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సులో ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సు అమలు చేయాలి

- మిగులు భూములను పేదలకు పెంచాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర – నంద్యాల: నంద్యాల జిల్లాలో అధికార పార్టీ నాయకుల బినామీ పేర్లతో ఉన్న మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకుఅర్హులైన నిరుపేదలకు భూములను పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రెవిన్యూ శాఖ మంత్రిగా కోనేరు రంగారావు భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంచాలని ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కమిటీలో కొన్ని సిఫార్సులు అమలు చేయాలని ఆదేశాలున్న తప్పటికీ ప్రభుత్వాధికారులు దానిని నిర్వీర్యం చేయడం జరిగిందని విమర్శించారు. నంద్యాల జిల్లాలో వేల ఎకరాల ప్రభుత్వ బంజరు, పోరంబోకు, మిగులు భూములను ఏ ప్రభుత్వం అధికారం ఉంటే ఆఅధికార పార్టీకి చెందిన నాయకులు, రెవిన్యూ అధికారులతో కుమ్ముక్కయి భూ కబ్జాలు, బినామీపేర్లతో భూములను ఆన్లైన్లో రికార్డులు చేయించుకోవడం జరిగిందని, భూమిలేని నిరుపేద రైతులు వందలాది మంది వ్యవసాయ కార్మికులగా మారారని, వారిని గుర్తించి రెవెన్యూ అధికారులు భూములు పంచాలన్నారు.

గూడు కోసం చెంచు గిరిజనుల గోడు

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : చెంచుగిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను, అధికారులను కోరారు.శుక్రవారం ఆయన మండల పరిధిలోని రుద్రకోడూరు చెంచుగూడెం గిరిజనులతో ఆయన మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెంచుగిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తుందికాని, అధికారులు గిరిజనుల సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడచినా చెంచు గిరిజనులకు సరియైన పక్కా గృహాలు లేవని,ప్రభుత్వాలు మారినా గిరిజనుల తలరాతలు ఏమాత్రం మారటం లేదని, రుద్రకోడూరు చెంచుగూడెంలో దాదాపు 40 కుటుంబాల చెంచు గిరిజనులు నివసిస్తున్నారని వారికి ప్రభుత్వం 30 సంవత్సరాల క్రితం పక్కాగృహాలు నిర్మించడం జరిగిందని,ఆ పక్కాగృహాలు నేడు శిథిలావస్థకు చేరాయని,అవి చెంచు గిరిజనులకు నివాసయోగ్యంగా లేవని, అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకొని పోయి చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను మరియు అధికారులను ఆయన కోరారు.

సెమిస్టర్ పరీక్షలకు అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు : డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు తిరిగి పరీక్షలు రాసుకునేందుకు రాయలసీమ వర్సిటీ అధికారులు అవకాశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహానంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నందికొట్కూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అధికారులు 2017-20 విద్యా సంవత్సరం డిగ్రీ కోర్సు చదివిన విద్యార్థులు సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారికి వర్సిటీ అధికారులు తిరిగి వారు పరీక్షలు రాసుకునేందుకు వీలు కల్పించలేదన్నారు. వారు చాలా నిరుపేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.డిగ్రీ పూర్తి కాక ఎటు వెళ్లలేని పరిస్థితిలో ఉందని చాలామంది ఇంటికి పరిమితం అయ్యారన్నారు. ఆ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వర్సిటీ అధికారులు పరీక్ష ఫీజులు కట్టించుకొని రాసేందుకు వీలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు వినోద్, రాజు, వేణు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి చేసే చంద్రబాబుకే ఉంది

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర సంపద పెంచడం, అభివృద్ధి చేయడం తెలుగుదేశం పార్టీకే తెలుసునని, సంక్షేమాభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని ఆపార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యా రెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల పట్టణ 6వ వార్డులో వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి పర్యటించి పార్టీ అధికారంలోకి రాగానే చేసే సంక్షేమానికి సంబంధించిన ష్యూరిటీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, విత్తనాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన ఇరిగెల సోదరులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు తరలి వెళ్లారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో ఇరిగెల సోదరులు భేటీ అయ్యారు. పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచి స్వాములను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, తాలూకా జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, జున్ను ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం సతీమణి మృతి పట్ల సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - నంద్యాల : కర్నూలు జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ మనోహర్ మాణిక్యం సతీమణి ఈశ్వరమ్మ అకస్మిక మృతి పట్ల నంద్యాల సిపిఐ జిల్లా సమితి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో దశాబ్దాలుగా ఏఐటీయూసీ కార్మిక రంగంలో సీపీఐ జిల్లా రాష్ట్ర స్థాయిలో పనిచేసిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ మనోహర్ మాణిక్యం ఒకవైపు ఉద్యోగం చూసుకుంటూ మరోపక్క ఉద్యమంలో అలుపెరిగిన పోరాటాలకు సహకారం అందించిన సతీమణి ఈశ్వరమ్మ ఆకస్మిక మృతి చెందడం చాలా బాధాకరమని ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

లారీ ఢీ ఆటో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-బేతంచెర్ల : బేతంచెర్ల నుండి డోన్‌కు పోయే రహదారిలో గల హరి పాలిష్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు దాటుతుండగా లారీ ఢీ కొని బండారు రంగస్వామి అనే ఆటో డ్రైవర్ మృతి చెందాడు. పోలీసుల వివరాలు మేరకు బేతంచెర్ల పట్టణానికి చెందిన బండారు రంగస్వామి (46) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు.అయితే గురువారం రాత్రి పనినిమిత్తం వెళ్లి హరి పాలిష్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు దాటుతుండగా ఏపీ 39 టిజెడ్ 2577 అనే నెంబర్ గల లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బేతంచెర్ల సిహెచ్‌సి తరలించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా కొలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ లింగమయ్య సంఘటన స్థలానికి చేరుకొని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు.

లైంగిక వేధింపులపై అవగాహన

విశాలాంధ్ర-అవుకు: మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటి నివారణ చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని వైకెపి ఎపిఎం విజయ్ గోపాల్ ఆధ్వర్యంలో ఉప్పలపాడులో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ గోపాల్ మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక హింస నివారణ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు యజమాని ఇద్దరిపై ఉంటుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వెలుగు సీసీలు, వివో ఏలు మహిళలు పాల్గొన్నారు.

నేటి నుండి పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండలంలోని రైతులు తమ పరిధిలోని ఆర్.బి.కే కార్యాలయంలో శనివారం (నేడు) ఈపంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి నిరంజన్ తెలిపారు.శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రబీ 2023 సంవత్సరానికి గాను ఈ పంట నమోదును చేసుకోవాలని రైతులకు తెలిపారు.రైతులు సాగు చేసిన జొన్న, సేనగ తదితర పంటలు అన్నింటిని ఆర్.బి.కే కార్యాలయంలో నమోదు చేసుకోవాలని నిరంజన్ కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

విశాలాంధ్ర- పగిడ్యాల: క్రీడాకారులు క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని నెహ్రూనగర్‌కు చెందిన మాజీఎంపీటీసీ పాలూరు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని స్థానిక జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్ ఆడే గ్రామీణ ప్రాంత 12 మంది క్రీడాకారులకు రూ. 6వేల విలువ గల క్రీడా దుస్తులు నెహ్రూ నగర్ మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి సుభాన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ మధుసూదరావుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడాంశాల్లో సఫలీకృత మవుతున్న సమయంలో మా పాఠశాల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ప్రోత్సహించే విధంగా దుస్తులు పంపిణీ చేయడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాదుస్తుల దాత వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు.

కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర- ప్యాపిలి : డోన్ నియోజకవర్గంలోని డోన్, బేతంచర్ల కరువు మండలాలుగా ప్రకటించి ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించక పోవడం చాలా దురదృష్టకరమని సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్యాపిలి మండలం ప్రకటించకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్యాపిలి మండలాలను కరువు మండలాలను ప్రకటించలని , శనివారం ప్యాపిలి మండల కేంద్రంలో రైతులను పార్టీలకతీతంగా ఏకం చేసి రాస్తారోకో కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రైతు సంఘం జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ప్యాపిలి సీపీఐ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా నగర్ నందు రెండోరోజు బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పట్టణ అధ్యక్షుడు జెట్లీ వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, నాగూర్‌భాష, అబ్దుల్లాపురం భాష, గోవింద్‌రెడ్డి, నూర్‌అహ్మద్, షంషుద్దీన్, మురళి, సతీష్ బాబు, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరిపంట కోతలు

విశాలాంధ్ర-వెలుగోడు : మండల వ్యాప్తంగా వరిపంట కోతలు జోరుగా కొన సాగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వరి సరాసరి దిగుబడి నిర్ధారణకు ప్రభుత్వం ఏటా ఈ ప్రయోగాలు కొనసాగిస్తోంది. మండలంలో ఈఏడాది విస్తారంగా 7 వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. వేసిన పంటలు చేతికి రావడంతో కోతలు మొదలయ్యాయి. పంటకోత ప్రయోగం లక్ష్యం, పంటదిగుబడి నిర్ధారణ కావడమే.జిల్లా కేంద్రంలోని సీపీవో కార్యాలయం సూచనల మేరకు ఈ ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. మండలంలో రెవెన్యూ కార్యాలయ ఎస్.ఓ పౌల్, వ్యవసాయ శాఖాధికారి పవన్ కుమార్ సంయుక్తంగా ఈ ప్రయోగాలు కొనసాగిస్తున్నారు.నిర్ణీత పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని పంటను ఇందుకు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఇందులోని పంటను కోసి పంట పసలను బయటకు తెచ్చి వేరుగా వేస్తారు. ఎకరా విస్తీర్ణంలోని 162 చదరపు మీటర్లలో దిగుబడిని లెక్కించి బస్తాలలోని పంట నిల్వ ఆధారంగా సరా సరి పంట దిగుబడి నిర్ణయిస్తున్నారు. శుక్రవారం వెలుగోడు గ్రామంలో సర్వే నెంబరు 25 అబ్దుల్‌రహీం, ఇస్మాయిల్ రైతుల పొలంలో నిర్వహించిన వరి పంట కొత్త ప్రయోగాలలో ఎకరాకు 43 బస్తాలు దిగుబడి వచ్చిందని ఏవో పవన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్.బి.కె సిబ్బంది వెంకట శివ, రామకృష్ణ, నాగమణి, వీఆర్వో చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపురం రైతు భరో సా కేంద్రాన్ని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తనిఖీ చేయడమైనది. తనిఖీల భాగంగా రబీ ఈ పంట నమోదు, ఆర్బికే ఛానల్ షెడ్యూల్, మట్టి నమూనాల వివరాలు పరిశీలించారు. కార్యక్రమంలో అబ్దులాపురం విలేజ్ అగ్రికల్చర్ అసి స్టెంట్ అంజిత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ పరిపాలన ప్రజలకు నష్టం-మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

విశాలాంధ్ర –డోన్ రూరల్ : జగన్ పరి పాలనలో అనేకమంది ప్రజలు కష్టాలను ఎదుర్కొంటున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ప్రస్తుత డోన్ పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు కుమార్తె వివాహానికి హాజరైన కేఈ దంపతులు మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి ఫణిరాజ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోన్ సీటు కేఈ ప్రతాప్ సంబంధించిన విషయమని ప్రస్తుతం ఆయన రాజకీయాలు వదిలి వ్యాపారం చేసుకుంటున్నాడు అని తెలిపారు. కోట్ల,కేఈ వారితో ప్రస్తుతం సుబ్బారెడ్డిని ఎన్నిక చేసారన్న ప్రశ్నకు సమాధానంగా అసలు సుబ్బారెడ్డి ఎవరో తనకు తెలియదని తెలిపారు. వైసీపీ నాయకులు పలు అక్రమాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈసమావేశంలో శేష ఫణిగౌడ్, కేశన్న గౌడ్, చంద్రపల్లి వెంకటరమణ ఆచారి, సుదీష్, తొప్పల శ్రీను రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధం కండి -ఏఐటీయూసీ

విశాలాంధ్ర -మిడుతూరు: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల న్యాయ=మైన సమస్యల పరిష్కారానికి వేతనాల పెంపు కోరుతూ ఈనెల 8 నుండి ఐక్యకార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరవధిక సమ్మెకు అంగన్వాడీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లాఅధ్యక్ష,కార్యదర్శి వి.రఘురాంమూర్తి,ఎం.రమేష్ బాబులు పిలుపునిచ్చారు. శుక్రవారం కడుమూరు సెక్టర్ అంగన్వాడీ కార్మికుల సమావేశం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సెక్టార్ కార్యదర్శి రాణి అధ్యక్షతన నిర్వహించారు. సమ్మె కరపత్రాలు విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ మూడు యూనియన్లు కలిసి ఈనెల 8నుండి సమ్మెలోకి వెళ్తున్నామని వారు తెలిపారు. గత 48 ఏళ్ల నుండి స్త్రీశిశుసంక్షేమ శాఖలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీవర్కర్లు సేవలు ఉద్దేశాలు విజయవంతంగా నెరవేర్చా రన్నారు. అంగన్వాడీ కార్మికులకు గౌరవవేతనం పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటూ చాలీచాలని వేతనలు ఇస్తూ, వారికి ఉద్యోగ భద్రత లేకుండా రోజురోజుకు యాప్స్‌పేరుతో పనిభారం పెంచడం సరికాదన్నారు. ప్రత్యక్షంగా నిరసన ప్రదర్శనలు, పరోక్షంగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం విచారకమన్నారు. కమిషనర్‌తో నెలాఖరు వరకు సమయం అడిగారని తెలిపారు.గురువారం కమిషనర్‌ను మూడు యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు గుంటూరు స్త్రీశిశుసంక్షేమశాఖ కార్యాలయానికి వెళ్లి చర్చించినప్పటికీ అక్కడ సదరు అధికారిణి ప్రభుత్వంతో ఎలాంటి హామీలను నెరవేర్చక పోవడంతోనే ఈనెల 8 నుండి రాష్ట్రంలో ఉన్నటువంటి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ మినీ వర్కర్స్, అంతా సమ్మెలో వెళ్తున్నామని అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని వారు స్పష్టం చేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ నాయకులు, సరోజ, భాగ్యమ్మ, ఇందిరా,జయమ్మలు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తే కేసులా.. మాజీ మంత్రి అఖిలప్రియ

విశాలాంధ్ర-రుద్రవరం :నేడు రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలన పై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు నాయకులతో కలిసి ఆమె తిరిగారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అవినీతి, అరాచకాలు, అన్యాయాలు తప్ప ప్రజలకు చేసిన మేలు శూన్యమన్నారు. వైసీపీ ప్రభుత్వ ఎమ్మెల్యేలు, మంత్రులుచేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై రౌడీయిజంపై ప్రశ్నలు అడిగితే అలాంటి వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దుర్మార్గానికి నిదర్శనం అన్నారు. ఇందుకు నిదర్శనగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును అన్యాయంగా అక్రమంగా ఎలాంటి సాక్ష్యాలు లేకుండా కక్షతో జైలుకు పంపిన విషయం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు రైతులు సాగుచేసిన పంటలకు సాగునీరు లేక పంటలు ఎండు దశకు చేరుతున్నాయన్నారు. దీనిపై మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత జల వనరుల శాఖలో సలహాదారుడుగా ఉన్న వారిని మా పంటలు ఎండిపోతున్నాయంటూ అడిగితే తనతో పాటు మీరు రెండు చేతులు పైకెత్తి ఆకాశం వైపు చూడడం తప్ప మేము చేసేది ఏమీ లేదంటూ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. కేవలం రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పరిపాలన సాగిస్తున్నారన్నారు. పరిపాలనలో ప్రజల పట్ల ఇంత దుర్మార్గంగా పరిపాలిస్తున్న వైసీపీని త్వరలోనే సాగనంపడానికి ప్రజలు సిద్ధంగాఉన్నారన్నారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామం నుండి వేలాదిగా నమ్మకం లేక తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆమె అన్నారు. ఈమె వెంట పార్టీ సీనియర్ నాయకుడు జంగా పెద్ద పుల్లారెడ్డి, యర్రం ప్రతాప రెడ్డి, ఎల్వి రంగనాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

పాణ్యం-విశాలాంధ్ర : తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఖరీఫ్ సీజన్లో పంటలు వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు అన్నారు. మండల పరిధిలోని పిన్నాపురం,పాణ్యం గ్రామంలో ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పత్తి, కంది, మినుము పంటలను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పెట్టిన పెట్టుబడులు రాక రైతుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు తీవ్రంగా నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వర్షభావ పరిస్థితుల మూలంగా వరి పండించే రైతులు రబీ సీజన్‌లో వరిపంట వేయకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలన్నారు. గోనవరం గ్రామంలో రామేశ్వర్ రెడ్డి అనే రైతు పొలంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్బిఐ ఇన్సూరెన్స్ ఏజెంట్ బాలమురళి, ఏఈఓ ఉమామహేశ్వరుడు,వీఏఏ మునీశ్వరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోవాల్సిన నాపరాయి పరిశ్రమ నాశనం - మాజీ ఎమ్మెల్యే బిసి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : కష్టాల కూడలిలోని జ్ఞాపకాల పరిశ్రమను ఆదుకోవలసిన వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. గనుల యజమానులకు కూలీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని అసమర్థ ఎమ్మెల్యే కాటసాని అని ధ్వజమెత్తారు. శుక్రవారం మండలంలోని బెలుం సింగవరం, నందిపాడుల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ నాపరాతి పరిశ్రమపై ఆధారపడి ఎంతోమంది కూలీలు జీవనోపాధి పొందుతున్నారని అలాంటి పరిశ్రమపై రాయల్టీ పెంపుతో పాటు డేడ్‌రెంట్‌ను విపరీతంగా పెంచి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. నష్టాల బాటలో కొనఊపిరితో ఉన్న పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, భారీ పరిశ్రమలకు అమలు చేసే నిబంధనలను నాపరాల పరిశ్రమకు వర్తింపజేయడంతో కోలుకోలేని దెబ్బ తీశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు గని కూలీలు యజమానులు అందరూ కష్టాలు పడుతున్నారన్నారు. టీడీపీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలను ఆదుకుంటామన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 02,డిసెంబర్ 2023

గుమ్మనూరులో గడ్డివామి దగ్ధం

- రూ. 50 వేలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర - చిప్పగిరి : మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామం నందు పశుగ్రాసం గడ్డివామి అగ్నికి ఆహుతైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుమ్మనూరు గ్రామానికి చెందిన గుమ్మనూరు హంపయ్య కు సంబంధించిన పశుగ్రాసం గడ్డివామి కి నిప్పు అంటుకోవడంతో పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో రూ. 50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు హంపయ్య తెలియజేశారు. దీంతో పశువులకు సంవత్సరం పాటు కావలసిన పశుగ్రాసం అగ్నికి ఆహుతి కావడంతో మూగ జీవాలు ఆకలి తీర్చడం ఎలా అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి పశు వులకు పశుగ్రాసం అందించాలని గ్రామ ప్రజలు కోరారు.

సీపీఐ సీనియర్ నాయకుడు మనోహర్ మాణిక్యం కు సతీవియోగం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సిపిఐ సీనియర్ నాయకులు, కార్మిక నేత ఎన్.మనోహర్ మాణిక్యం భార్య ఎన్.ఈశ్వరమ్మ (65) గురువారం కనుమూ శారు.గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఈశ్వరమ్మ పలు ఇబ్బందులు పడుతుంది . గురువారం రాత్రి ఆమె ఆరోగ్యం మరింత విషమించడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. సమాచారం తెలుసున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రసూల్, ఎస్.మునెప్ప, విశాలాంధ్ర కర్నూలు ఎడిషన్ మేనేజర్ కే.నాగరాజు, సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి,బీసన్న తదితరులు ఈశ్వరమ్మ బౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాణిక్యం ను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఈశ్వరమ్మ గారి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పరామర్శ : ఈశ్వరమ్మ మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా మనోహర్ మాణిక్యాంను వారు పరామర్శించారు.

అంగన్వాడీలో హెల్పర్స్ కు,వర్కర్ గా ప్రమోషన్

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : అంగన్వాడి కేంద్రాలలో హెల్ప ర్లుగా పనిచేస్తున్న కార్మికులకు వర్కర్లుగా ప్రమోషన్ రావడం హర్షించదగ్గ విషయ మని పాండవగల్ ముఖమ్మ, సాదా పురం సుజాత,పెద్ద హరివాణం లక్ష్మి, సుల్తానాపురం రాజేశ్వరి, ఆరెకల్ మేరీ లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ప్రమోషన్ పత్రాలను బాధితులకు అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రైమరీ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపడం జరుగుతుందని పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచే జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిడిపిఓ నిర్మలాదేవి, సీనియర్ అసిస్టెంట్ శంకరాచార్య, సూపర్వైజర్ పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు వైద్య పరికరాలు విరాళం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : అనంతపురం జిల్లా గుంతకల్ నివాసైన లక్ష్మీబాయి అనే పేషెంట్ కు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్యులు చేసిన సేవలకు గుర్తింపుగా ఆమె కుమార్తె ఉషారాణి ఒక లక్ష రూపాయలు విలువగల వైద్య పరికరాలు కొనుగోలు చేసి ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం కోవిడ్ సమయంలో మన హాస్పిటల్ వైద్యులు చేసిన సేవలకు గుర్తింపుగా తమ వంతు సహాయంగా లక్ష రూపాయలు విలువ గల వైద్య పరికరాలు ఇవ్వడం మనమందరం గర్వించదగ్గ విషయం అన్నారు. ముఖ్యంగా ఉషారాణి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి మెరుగైన చికిత్స కోసం మన కర్నూలుకు వస్తుంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సుధాకర్ మెడికల్ విభాగం వైద్యులు డాక్టర్ రాజశేఖర్ డా.శ్రీరాములు డా.లక్ష్మీబాయి డా.విద్యాసాగర్ డా.శ్రీనివాసులు ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జేఏసీ జిల్లా నాయకులు శరత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయా లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కలుసు కుని ఈనెల 10న విజయవాడలో జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లా డుతూ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలోచర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, రామాంజనేయులు, విజయలక్ష్మి , పాల్గొన్నారు.

సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నుంచి మునిస్వామి బహిష్కరణ

విశాలాంధ్ర - ఆలూరు : సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మునిస్వామి పై సీపీఐ పార్టీ జిల్లా నాయకత్వం వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యం లో పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి రామాంజనే యులు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఏఐఎస్ఎఫ్ లో మునిస్వామికి పార్టీ ప్రాథమిక సభ్యత్వం కూడా లేదని ఆ ప్రకటనలో వెల్లడించారు.నియోజకవర్గంలోనే ఆలూరు,హోలహర్వి, చిప్పగిరి, ఆస్పరి, హొళగుంద మండలాల్లో ప్రైవేటు, ప్రభుత్వ విద్య సంస్థల దగ్గర ఏఐఎస్ఎఫ్,సిపిఐ పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తూ ఆర్థిక అరాచకత్వా నికి పాల్పడుతున్నాడని, ఇతను చేసే నిర్వాకం వల్ల విద్యార్థి సంఘానికి, కమ్యూనిస్టు పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్నారు. అవినీతి, ఆర్థిక అరాచకత్వం, క్రమశిక్షణా రాహిత్యం, ప్రజా ఉద్యమాల విచ్ఛిన్నానికి ప్రయత్నించడం తదితర ఆరోపణలు రుజువైనందున పార్టీ నుండి బహిష్కరించినట్లు ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటి నుండి మునిస్వామి కి ఏఐఎస్ఎఫ్, సిపిఐ కి ఎటువంటిసంబంధం లేదని ఆలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు, విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు, పట్టణ, నియోజకవర్గ ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి వేశారు.

రైతుల పంటకు.. మార్కెట్ ధరలు

విశాలాంధ్ర - కర్నూల్ జెడ్పి : పండించిన కన్నుల్లోని మార్కెట్లో రైతులు పండించిన మార్కెట్ ధరల్లో క్వింటాలు ప్రకారం శుక్రవారం వేరుశనగ రూ,7411, పూల విత్తనాలు రూ,4789, ఆముదం రూ,5516 మొక్కజొన్నలు రూ,2057 ,సెనగలు రూ,3005,ఉల్లిగడ్డ రూ,3959 రూ, ఎండు మిర్చి రూ,21296, మినుములు రూ,4575 ,సోయా చిక్కుడు రూ, 3625 రూపాయలకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.

మళ్ళీ నువ్వే కావాలి జగనన్న

విశాలాంధ్ర - దేవనకొండ : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రా నికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరు కుంటున్నారని శు

క్రవారం మండలం లోని కుంకనూరు గ్రామం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ మళ్ళీ ఎందుకు కావాలి అని కార్యక్రమం వైసీపీ మండలం కన్వీనర్ కప్ప ట్రాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నా రన్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగన్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్ళడానికి సిద్ధపడుతున్న కార్యక్రమమన్నారు. కార్యక్రంలో పంచాయతీ సెక్రటరీ మద్దిలేటి రెడ్డి,డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ గాయత్రి, సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

మిరప పంట సాగుపై రైతు క్షేత్ర ప్రదర్శన

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ శివారుల్లోని రైతు కురువ వెంకటేశులు పొలంలో మిరప పంట సాగుపై శు క్రవారం ఎమ్మిగనూరుకు చెందిన నందీశ్వర హైబ్రిడ్ సీడ్స్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కంపెనీ డైరెక్టర్ కిరీటి హాజరయ్యారు. రైతు వేసిన హైబ్రిడ్ సీడ్స్ పొలంను పరిశీలించి పంట సాగులో మెలకువలపై రైతుకు అవగాహన కల్పించారు. రైతుకు గిఫ్టుగా పవర్ స్ప్రేయర్ అందజేశారు.సేల్స్ ఆఫీసర్ మురళి,ఆదోని నందీశ్వర కంపెనీ డైరెక్టర్ సోమశేఖర్, పాల్గొన్నారు.

జిల్లా మహాసభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఈనెల 18న ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా 10వ మహాసభల సందర్భంగా వేలాది మంది రైతులతో భారీ బహిరంగ సభ జరుగుతుందని,ఈ బహిరంగ సభకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరు అవుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం తెలిపారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏపీ రైతు సంఘం మహాసభల కరపత్రం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులు గత పది సంవత్సరాలుగా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని తెలిపారు.రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని చెప్పే నరేంద్ర మోడీ వ్యవసాయాన్ని గిట్టుబాటు కాకుండా చేశారని విమర్శించారు. పండిం చిన పంటలకు కనీస మద్దతు ధర కూడా లేదని, ఈ సంవత్సరం జిల్లాలో అన్ని మండలాల్లో తీవ్రమైన కరువు నెలకొందని తెలిపారు. కరువు పరిస్థితు లతో పంటలు ఎండిపోయి పెట్టుబడి కూడా చేతికి రాలేదని చెప్పారు. ఇంత తీవ్రమైన కరువు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం డబ్బులు ఇంతవరకు విడుదల చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా నిర్మించలేదన్నారు.జిల్లాలోని వేదవతి,గుండ్రేవుల, పులికను మ,గురు రాఘవేంద్ర,ఆర్డీఎస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన కూడా చేయలేదని, మరొకవైపు హంద్రీనీవా ప్రధాన కాలవలో నీళ్లు సమృద్ధిగా పోతున్న పంట కాలవలు తీసేటువంటి గతి కూడా దౌర్భాగ్యం అన్నారు. తక్షణమే కరువు

సహాయక చర్యలు చేపట్టి 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 10 వేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని కోరారు.జాతీయ ఉపాధి హామీ పథకం పనులు అమలు, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడికి అనుగుణంగా ఒక ఎకరాకు 40,000 నుండి లక్ష రూపాయల దాకా పంట నష్ట పరిహారం డబ్బులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై చర్చించడానికి రైతు సంఘం జిల్లా మహాసభలు ఎమ్మిగనూరులో ఘనంగా నిర్వహిస్తున్నా మని, 18వ తేదీ జరిగే బహిరంగ సభకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.రామచంద్రయ్య , కే.వి.వి ప్రసాద్హాజరుకానున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే.లక్ష్మిరెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్.రసూల్, సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకులు పుల్లన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,చంటి పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లాల సదస్సు ను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఆటోరంగంలో పనిచేస్తున్న కార్మికుల రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరల వలన పెరుగుతున్న డీజిల్, పెట్రోల్,గ్యాస్ ధరల వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకో వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చెందిందని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు యు.వీరేష్ తెలిపారు. అనంతరం సోమేశ్వర్ టాకీస్ ఏఐటీయూసీ ఆటో స్టాండ్ కార్మికులతో రాయలసీమ జిల్లాల సదస్సు కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అపరాధ రుసుము రేట్లు పెంచుతూ జీవో నెంబర్ 21 31 వలన పాసింగ్ లేకపోతే 2000 నుండి 5వేల వరకు ఇన్సూరెన్స్ లేకపోతే 1000 నుండి 2000 వరకు పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే 500 నుండి 2000 వరకు పర్మిట్ లేకుంటే 1000 నుండి 10000 వరకు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే 1000 నుండి 5000 వరకు ఈ చలన రేట్లు పెంచడం జరిగిందని వారు తెలిపారు. దీంతో ఆటో కార్మికుని జీవితం మరింత దుర్భరమైందని అలాగే పొరపాటున ప్రమాదం జరిగితే ఆటో కార్మికుడు ఒక్కొక్కసారి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని కాళ్లు చేతులు విరగడం వికలాంగులు అవుతున్నారని దీనివలన ఆటో

కార్మికుని కుటుంబాలు వీధిన పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో రంగాన్ని ఒక పరిశ్రమ గుర్తించి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. డిసెంబర్ 9వ తేదీన కర్నూల్ నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ లో ఏపీ ఆటో వర్కర్స్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాయలసీమ జిల్లాల సదస్సును జయప్రదం చేయాలని వారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు లక్ష్మీనారా యణ,వీరేష్, విజయ్,రమేష్,వీరేష్ క్రాంతి కుమార్,అంజి నాగరాజు,బద్రి, లోకేష్ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : కరువు కాటకాలతో అలమటిస్తున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయకు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు మండల కార్యదర్శి కల్లుబావిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో నాగనాతనహళ్లి శాఖ కార్యదర్శి సిద్దలింగ అధ్యక్షతన మండల శాఖ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభ దశలో సిపిఐ సీనియర్ నాయకులు ఏఐటియు రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ మనోహర్ మాణిక్యం ధర్మపత్ని ఇవాళ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఏఐటియుసి, సిపిఐ నాయకులు ఐదు నిమిషాలు మౌనం పాటిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సంతా పాన్ని తెలియజేశారు. అనంతరం సమావేశాన్ని యధావిధిగా ప్రారంభిం చారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, మండల కార్యదర్శి కల్లుబావిరాజు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి విరుపాపురం చిన్న నరసప్ప మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ వదులుకొని రవి సీజన్ కూడా కరువు కాటకాలు సంభవించడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతో గ్రామాలకు గ్రామాలే సిదుర ప్రాంతాలకు వలస బాట పట్టిన సంఘటన మరువలేనిదన్నారు. వలసలు నివారించేందుకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీలు చేసి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప,బికే యంయు మండల అధ్యక్షుడు కొత్తూరు గంగన్న,అస్లాం,ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాము

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణా నికి కృషి చేద్దామని మేయర్ బి.వై. రామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ

జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగము ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి రాజ్ విహార్ వరకు ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని మేయర్ బి.వై.రామయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించు కోవడం జరిగిందని అన్నారు.ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అవగాహన లేని కారణంతో కొంతమంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు భాగస్వాములు కావాలని అందరి భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ వ్యాధి నివారణ సాధ్యమ న్నారు. క్రమశిక్షణ కలిగి జీవనం సాగించినప్పుడే అందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియచేశారు.ఏ ఒక్క హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపరా దని సూచించారు.అందరి సహకారంతో ఎయిడ్స్ జీరో పర్సెంట్ నమోదయ్యే లా కృషి చేద్దాం అన్నారు.హెచ్ఐవి సోకిందంటే ఆత్మహత్యలకు పాల్పడకు ండా జాగ్రత్తలు పాటిస్తే వ్యాధిని నివారించవచ్చని తెలియచేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా అందించే మందులను క్రమం తప్పకుండా ఉపయోగిస్తే జీవిత కాలాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డా.రామ గిడ్డయ్య, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్, డాక్టర్ మల్లికార్జున,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హైదర్ అలీ,స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ రమణ,నేస్తమ్ డిస్ట్రిక్ట్ లెవెల్ పాజిటివ్ నెట్వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి,ఎన్ సి సి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు,వైద్యశాఖ, లెప్రసీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను రూపొందించడానికి కృషి చేయాలి

- ▶రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా
- ▶2,3 న జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ డే ను నిర్వహించాలి
- ▶ఈఆర్వో లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొం దించడానికి కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటివరకు పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు,18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితా పై మీడియా లో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఈ అంశంలో ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాలో చేర్పులు తొలగింపులు తీసుకున్న పరిష్కార

వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. డిసెంబర్ 2, 3 శని ఆదివారంలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్వో లు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అనామిలీస్ ఓట్లు, పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు. బల్క్‌గా అందిన దరఖాస్తులపై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వివరిస్తూ ఫార్మ్ డిస్పోజల్ కు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18-19 సంవ త్సరాల యువ ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని, మీడి యాలో వచ్చిన వార్తలకు సంబంధించి నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి నోడల్ అధికారులు 20 మంది, సెక్టోరల్ ఆఫీసర్లు 234 మంది, సెక్టోరియల్ పోలీస్ ఆఫీసర్లు 212 మందిని నియమించామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వివరించారు.

2,3 న జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ డే ను సమర్థవంతంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్వోలతో మాట్లాడుతూ ఈ నెల 2, 3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈఆర్వో లను ఆదేశించారు. బిఎల్‌వో లు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాల్లో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఈఆర్ఓలు మల్లిఖార్జునుడు, రమ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

3 న ఆర్యవైశ్య వన భోజన కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు : డిసెంబర్ మూడవ తేదీ ఆదివారం ఆర్య వైశ్య సంఘాల ఆధ్వర్యంలో వన భోజన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. డోన్ రోడ్డులోని గాయత్రి గోశాలలో వన భోజన మహోత్సవం ఉంటుందని వారు చెప్పారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, పదివేల మంది ఆర్యవైశ్యులకు అవసరమైన భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆటలు, పాటలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి ఆకర్షణీయ బహుమతులు ఉంటాయన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఈ వనభోజన మహోత్సవానికి టీజీ భరత్ ఆర్థికంగా, ఇతర అన్ని విధాలుగా సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య కుల పెద్దలు, రాజ్యసభ మాజీ సభ్యులు, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.ఆర్యవైశ్యులు ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఎయిడ్స్ బాధితులకు పండ్లు పంపిణి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : అభయగిరి మెర్సీ హోం నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు సందర్శించి అక్కడ ఉన్న ఎయిడ్స్ బాధితులకు పండ్లు పంచిపెట్టారు. అక్కడ వారికి అందించే వసతి, భోజన సదుపాయాలను, వారి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం శుక్రవారం జరుపు తారు. వీరికి అవసమైనచో లీగల్ సర్వీసెస్ అథారిటిని సందర్శించి ఉచిత న్యాయ సహాయంను పొందవచ్చునని తేలియజేసారు.అనంతరం షిర్డీసాయి వృద్ధాశ్రమంకు వెళ్ళి ఆ కార్యాలయముకు సంబందించిన రిజిస్టర్ లను పరి శీలించి వారికి అందించే వసతి, భోజన సదుపాయాలను, వారి సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మహిళలకు,వృద్ధులకు అవగాహన సదస్సును నిర్వహించ డమైనది. సీనియర్ సిటిజెన్ కేర్ ప్రొటెక్షన్ చట్టము, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టాలు, ఉచిత న్యాయ సేవల గురించి తేలియజేసారు.

ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి : పెండింగ్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి అన్నారు. శు క్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీ రింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జగనన్న పేదలందరికీ ఇల్లు పథకం కింద 582 ఇల్లు మంజూరైన అన్నారు. ఇందులో పూర్తయినవి 264 పూర్తయ్యని తెలిపారు. పూర్తి కావాల్సింది 318 పెండింగ్ లో ఆయా దశలో ఉన్నాయన్నారు. ప్రధా నమంత్రి ఆవాస్ యోజన కింద 764 ఇల్లు మంజూరు చేయడం జరిగిం దని ఆమె తెలిపారు. ఇందులో 222 ఇల్లు పూర్తయినట్లు ఆమె తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఇల్లు నిర్మాణాలు 45 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామస్వామి, యుఆర్‌డి శ్రీనివాసు లు హౌసింగ్ ఏఈ చంద్రలేఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆలూరు : ఈనెల 18,19వ తేదీల్లో ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏపీ రైతు సంఘం తాలుకా కార్యదర్శి నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయ ంలో రైతు సంఘం మండల సమావేశాన్ని నాగేంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు లో జరిగే తాలూకా మహాసభల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మహాసభలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం ఏపీ రైతు సంఘం మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చంద్రకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పులి రంగన్న, ప్రధాన కార్యదర్శిగా చాపల గోపాల్, సహాయ కార్యదర్శిగా నాగరాజు లతో పాటు 15 మంది కౌన్సిల్ సభ్యులు ఏడు గురితో కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి హొతూరప్ప, హొలగుంద మండల కార్యదర్శి కృష్ణ, పెద్దహొతూరు శాఖ కార్యదర్శి నాగరాజు, తాయప్ప, ఓబులేష్, రాజు, ఈరన్న, నాగరాజు లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 02, డిసెంబర్ 2023

ప్రజలకు అత్యాధునిక పరికరాలతో వైద్యసదుపాయం

విశాలాంధ్ర –మిడుతూరు: వైద్యో నారాయ హరీ అని ఊరికే అనలేదు మన పెద్దలు చావు బతుకుల్లో ఉన్నా మనిషిని దేవుడు కరుణిస్తాడో లేదో కాని వైద్యుడు మాత్రం ప్రాణాలు నిలబెట్టేందుకు తపిస్తాడు. మనిషి అన్న వాడు ఈ లోకంలో అడుగు పెట్టాలన్న నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలన్న వైద్యుడే దిక్కు అని ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన మిదుతూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే ఆర్థర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వైద్యశాల ఆవరణంలో రోగుల సహాయకులు, వైద్య సేవల కోసం వచ్చే ప్రజల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గది, నూతన ల్యాబ్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.క్యాజువాలిటీలో వైద్యం కోసం ఎంతమంది రోగులు వస్తున్నారని రోజుకు ఎన్ని ఓపిలు ఇస్తున్నారని ఎమ్మెల్యే ఆరా తీశారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న స్త్రీలను వైద్యులు అందిస్తున్న చికిత్సపై అడిగి తెలుసుకున్నారు. గుండె నొప్పి వచ్చిన వారు వైద్యశాలకు గంటలోపు వస్తే రూ.40 వేలు విలువ చేసే ఇంజక్షన్ అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని రోగులకు సూచించారు. జగనన్న సురక్ష ద్వారా మండలంలో కొంతమంది రోగులను గుర్తించామని వారిని కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేయడం జరిగిందన్నారు. నాడు –నేడు కింద రూ.40 లక్షలతో రోగులకు సంబంధించిన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలకు వస్తే అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో జి.నాగశేషాచలరెడ్డి, ఎస్సై జగన్ మోహన్, వైద్యాధికారులు భరత్ కుమార్ ,మధు నాయక్, శారద, వంశీకృష్ణ, వీణ, గ్రేడ్‌వన్ ల్యాబ్ టెక్నీషియన్ సత్య నారాయణ, గ్రేడ్‌వన్ ఫార్మసిస్ట్ మాదన గ్రేడ్ 2 ల్యాబ్ టెక్నీషియన్ ఫర్హాన జబీనా, స్టాఫ్ నర్స్ ముర్తుజావలి గ్రేడ్ 2 ఫార్మసిస్ట్ శ్రీజస్టాఫ్ నర్స్ రత్నమ్మ ,రామ తులసి, ప్రశాంతి ,యమునా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : మత్స్యశాఖ ఆధ్వర్యంలో అందించే ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, జిల్లా ఫిషర్స్ అధికారీ శ్యామల అన్నారు. శుక్రవారం పెనుమాడ చెరువులో కంబాలపాడు హరిజన ఫిషర్ మాన్ కో– ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 30 వేల చేపపిల్లలను వదిలారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 32 ఫిషర్స్ సొసైటీలు ఉన్నట్లు వారు తెలిపారు. పెనుమడ చెరువులో ఏపీఐఐఏటిపి ద్వారాపూర్తి సబ్సిడీతో చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు చెరువులో 4 లక్షల 20వేల చేప పిల్లలను పూర్తి సబ్సిడీతో వదిలేమన్నారు. ఈ చెరువుల్లో కట్ల ,రోహు, మృగల చేపల పిల్లల రకాలను వదిలినట్లు వారు తెలిపారు. మిగిలిన సొసైటీలకు 60 శాతం డబ్బులు చెల్లిస్తే పీఎం ఎంఎస్‌వై ద్వారా 40 శాతం సబ్సిడీతో చేప పిల్లలను ఇస్తామన్నారు. మత్స్యశాఖ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేసుకొని చేపల పెంపకంతో ఆర్థికంగా కుటుంబాలు బలపడతాయన్నారు. ఈ అవకాశాన్ని ఫిషర్స్ సొసైటీలున్న ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి కేశ సుభాషిని, తాసిల్దార్ పి రాజేశ్వరి, సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, మత్స్య శాఖ సిబ్బంది చంద్రయ్య, వసంత,శ్రీనివాసులు, సొసైటీ సిబ్బంది ఆంజనేయ, అంజనప్ప, మద్దీ ,యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విధుల నిర్లక్ష్యంపై బీఎల్వో సస్పెండ్

జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్

విశాలాంధ్ర – నంద్యాల : జిల్లాలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి సారించి క్లైమ్ లు క్లియర్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటి వరకు పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు, 18–19 యువ ఓటర్ల నమోదు,అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్,పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితాపై మీడియాలో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో 29వ పోలింగ్ కేంద్రంలో ఒకే ఇంటి నెంబర్లో 73 మంది ఓట్లు ఉన్న కారణంగా సంబంధిత బిఎల్ఓ సరైన విచారణ జరుపకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సంబంధిత బిఎల్ఓను స్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర–ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదుల సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం భూ హక్కులచట్టం 23 గురించి న్యాయ వాదులు అందరికీ అవగాహన కల్పించి ఈ చట్టంతో పేదవాళ్లకు అన్యాయము జరుగుతుందని భూ హక్కుల చట్టాలపై సివిల్ కోర్టుకి ఎటువంటి పరిధి ఉండదని ఎమ్మార్వో, ఆర్డీవో టైటిలింగ్ ఆఫీసర్లుగా నియమించినారు. పేదవానికి ఎమ్మార్వో దగ్గర ఆర్డిఓ దగ్గర న్యాయం జరగకపోతే న్యాయవాది ద్వారా సివిల్ కోర్టుకు వస్తూ ఉంటారని, ఇప్పుడు ఆ అవకాశం ఈ చట్టం ద్వారా కోల్పోతారు ఈ చట్టం రద్దు చేస్తే గాని పేదవాళ్ళకి న్యాయం జరగదు ఈ చట్టం అసెంబ్లీలో చర్చ జరగకుండా బిల్లుపాస్ చేసినారు ఈచట్టం భూకబ్జాదారులకు అనుకూలంగా జరుగుతుందని, ఎవరైనా భూమి కబ్జా చేస్తే న్యాయవాది ద్వారా కోర్టుకు వస్తారు స్టే తెచ్చుకుంటారు ఇప్పుడు ఈ చట్టం ద్వారా కోర్టుకు వచ్చే అవకాశం ఉండదు అని న్యాయవాదులు తెలిపారు. నేటి నుంచి ఈనెల 15 వరకు విధులు బహిష్కరించాలని మెజార్టీ న్యాయవాదులు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో బార్ ప్రెసిడెంట్ కేశవరెడ్డి, సెక్రటరీ రవికుమార్, సీనియర్ న్యాయవాదులు 30 మంది పాల్గొన్నారు.

ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబుతోనే గ్యారెంటీ

విశాలాంధ్ర– నందికొట్కూరు : రాష్ట్రంలోని పేద,బడుగు, బలహీనవర్గాల భవిష్యత్తు తెలుగు దేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే గ్యారెంటీ అని టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం దామగట్ల గ్రామంలో గ్రామ పార్టీ నాయకులు తిప్పారెడ్డి ఆధ్వర్యంలో బాబుతో షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాండ్ర శివా నందరెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మాండ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత వైసీపీ పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను, అక్రమాలను ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తుందో మనం ప్రస్తుతం కళ్లారా చూస్తున్నామన్నారు. నియంత జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సగనంపే సమయం ఆసన్నమైందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పి 2024 స్థానిక ఎన్నికల్లో టీడీపీకి ప్రజలందరూ అండగా నిలబడి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగస్వామి, మాజీ న్యాయవాది, టీడీపీ నాయకులు నాగముని, ఓబులేరెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మద్దిలేటి, ముర్తుజావలి, జయసూర్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, జగన్‌లు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : తమను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. స్థానిక స్వగృహంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ రామ్ ల సమక్షంలో రుద్రవరం మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నకేశవులు, శరవయ్య, శ్రీను, వంగల చిన్న సుబ్బారాయుడు, సుద్దుల వెంకట సుబ్బయ్య , కొండయ్య , సుద్దుల వెంకటేష్ , సుద్దుల చిన్న వెంకటేష్, ప్రసాద్, ధోన్ను రమణయ్య ,వన్నెం రాముడు లకు చెందిన 30 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ మంత్రి కోరారు.

హిందూ ధర్మసమ్మేళనం జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర – చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలో ఈనెల 3న సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ దర్మసమ్మేళన కార్యక్రమాన్ని మండలంలోని హిందూ బంధువులంతా కలసి జయప్రదం చేద్దామని రామలింగేశ్వరాలయం అధ్యక్షులు దుర్గం: రామసుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక ఆలయంలో శుక్రవారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3న ఉదయం గ్రామంలోని పురవీధుల గుండా నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి కళ్యాణ నుండలంలో సమ్మేళన కార్యక్రమం ఉంటుందన్నారు. సమ్మేళనానికి వచ్చే హిందూ బంధువులకు అల్పాహారం, భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సమరసత సేవాఫౌండేషన్ జిల్లా సహకన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువైంది - బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర –బనగానపల్లె : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని కరీం బాగ్ వీధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమ నిర్వహించారు. సర్పంచ్ యడవకంటి తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటింటికి వెళ్లి పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స గురించి మహిళలకు వివరించారు. 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో బీసీ జనార్ధన్ రెడ్డిని రాష్ట్రంలో పార్టీని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు కాసింబాబు, పుల్లారెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, జి.నాగేశ్వర్ రెడ్డి, బాల తిమ్మారెడ్డి, రాయలసీమ సలం, అత్తర్ కలం,పిపి మురళీమోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలుకు జగన్ మళ్లీ సీఎం కావాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబలదిన్నెలో ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు అల్లయ్య, చిన్న భీమరాయుడు, మహానంది, శేఖర్, భీమరాయుడు శుక్రవారం ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కావాలి ముఖ్యమంత్రి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా జగన్ పాలన కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. రాష్ట్రానికి మంచి జరగాలంటే జగనే రావాలన్నారు.నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే నాలుగోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర – చిప్పగిరి : జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో నూతనంగా పేర్లు నమోదు చేసుకునేవారు 2 రోజుల పాటు నమోదు చేసుకోవాలని తాసిల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి తాసిల్దార్ కార్యాలయం నందు మండల పరిధిలోని ఆయా గ్రామాల పోలింగ్ బూతుల బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల నందు ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు పేర్లను నమోదు చేసుకోవచ్చని ఇందుకు శని, ఆదివారాలు రెండు రోజులపాటు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఆయా గ్రామాల పోలింగ్ స్టేషన్లో నందు నిర్వహించడం జరుగు తుందన్నారు.బిఎల్వోలు అందుబాటులో ఉంటూ ఓటర్ల జాబితాలో నూతన ఓటర్లు నమోదు చేయించుకోవాలన్నారు. అంతేకాకుండా నూతన ఓటర్లు నమోదు తో పాటు ఓటర్లు జాబితా నందు చేర్పులు మార్పులు తప్పులు ఒప్పులను సరి చేసుకోవాలని ఓటర్లకు తెలియజేశారు.

పెద్దకడబూరు : శని,ఆదివారాల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరేంద్రగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్పెషల్ సమ్మర్ రివిజన్ – 2024 లో భాగంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో బీఎల్ఓలు, సూపర్ వైజర్లు అందుబాటులో ఉండి 2024 జనవరి 1లోపు 18,19 ఏళ్లు కలిగిన యువతను కొత్త ఓటరు నమోదు, ఓటరు కార్డులో పేరు, చిరునామా, లింగము మొదలైన ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రిష్ణగిరి : ఓటు నమోదు ప్రక్రియను అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని తాసిల్దారు పి.రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శన,ఆదివారాల్లో ఓటు నమోదు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి ఓటర్ మహాశయులు తప్పకుండా ఫామ్ 6 తీసుకొని పాస్ ఫోటో, ఆధార్ కార్డును బూత్ లెవెల్ అధికారులకు ఇచ్చినట్లయితే ఓటు నమోదు చేస్తారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్వోలు ఉంటారని అక్కడికి వెళ్లి ఓటర్ జాబితాను చూసుకోవాలన్నారు.

జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : జగనన్న ఇళ్ళ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఇంజ నీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ ప్రభాకర్ అధ్యక్షతన, హౌసింగ్ ఏఈ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలను 2024 జనవరి నెల ఆఖరి నాటికి పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. మెగా కంప్లీషన్ మెళా కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని బిఎల్, లెంటల్, ఆర్‌సి దశల్లో నిర్మాణంలోని ఇళ్లు పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని ఆయా సచివాలయాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లాల పంచాయతీరాజ్ సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర – కోడుమూరు : ఈనెల 15న కడపలో నిర్వహించే రాయలసీమ జిల్లాల పంచాయతీరాజ్ సదస్సును జయప్రదం చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక హేమాద్రిరెడ్డి కాంప్లెక్స్ లో నియోజకవర్గస్థాయి గ్రామ సర్పంచుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ భాగ్యరత్నమ్మ, మాజీ సర్పంచ్ సీబీ లతమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పంచాయతీరాజ్ నిదులను గ్రామపంచాయతీలకు కేటాయించకుండా రాష్టంలోని వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యాంగా వాడుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల రాష్ట్రంలోని సర్పంచ్‌లు గ్రామాలల్లో అభివృద్ధి పనులు చేయడానికి నిధుల కొరత ఏర్పడిందన్నారు.రాష్ట్రంలో సర్పంచ్‌లు ఎదురకొంటున్న సమస్యలు దేశంలోని ఏ రాష్ట్రములోని ఏ సర్పంచులు ఎదుర్కోవడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకై సర్పంచుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కడప, కాకినాడ, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 15న కడపలో జరిగే సమావేశంలో పార్టీలకు అతీతంగా సర్పంచులు, ఉపసర్పంచ్లు,ఎంపీటీసీలు జెడపీటీసీలు, స్థానికసంస్థల ప్రజాప్రతినిధులందరూ తరలివచ్చి గ్రామ వికాస పత్రాలను అందజేసి జయప్రదం చేయాలని పిలుపినిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ కేశ రాంబాబు,మధుసూదనరెడ్డి, నాగలాపురం సర్పంచ్ నయోమి, వేంకటగిరి ఎంపిటిసీ,వార్డు మెంబర్లు సోమేశ్, మౌళి, రామచంద్రుడు యాదవ్, వీరేష్, నరేంద్ర,ఎమ్మార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర– అవుకు: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడవ సచివాలయ పరిధిలోగల ముస్లిం వీధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయ భాస్కర్‌రెడ్డి, వైసిపి ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన నాయకులకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కాటసాని రామిరెడ్డి ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మండపం వీధిలోని కాలనీవాసులు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈ పకీరయ్యను ఆదేశించారు. మరి ఏమైనా కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వివరాలతో కూడిన బుక్ లెట్ ను ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందించారు. వర్షానికి దెబ్బతిన్న ఓబులాపురం పొలాలకు వెళ్లే రాస్తాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనిని అన్నారు. పుట్టిన చిన్నారి దగ్గర నుండి పండు ముసలి వరకు అందరికీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. గతంలో పెన్షన్ కొరకు కార్యాలయం వద్ద పడికాపులు కాసేవారని ప్రస్తుతం వాలంటరీ వ్యవస్థ ద్వారా సూర్యోదయానికి ముందే పెన్షన్ అందుతుందని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సరికొత్త గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ మంద గురమ్మ, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, విద్యాధికారి శ్రీధర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్, పరిపాలనాధికారి వెంకటేశ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, కాంట్రాక్టర్ మద్దయ్య, చెర్లోపల్లి చిన్న కబగిరి స్వామి, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర– నందికొట్కూరు : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పట్టణ పురపాలక సంఘం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక కేడీసీసీ బ్యాంక్ ఆవరణం నందు 10, 26 వార్డులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం వార్డు కౌన్సిలర్లు మందాడి వాణి, రూపా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పట్టణ జేసిఎస్ కన్వీనర్ అబుబకర్, వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ పాల్గొన్నారు. ముందుగా వార్డులకు సంబంధించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. 2024లో మళ్లీ వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని కోరారు.

వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర –ఆత్మకూరు టౌన్: పట్టణంలోని 6, 7, 8 వార్డు పరిధిలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ ఆసియా, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మీర్, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు ప్రత్యక్ష నగదు బదిలీ దాష్ బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలో వైఏపీ నీడ్ జగన్ ప్రోగ్రాం ప్రతిష్టాత్మక మన వైఎస్ఆర్ ప్రభుత్వం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఎలాంటి అభివృద్ధి పరిపాలన చేశారో మన పేద బడుగు ప్రజలకు జగనన్న నవరత్నాలు ఏ విధంగా అందుతున్నాయో, జగనన్న ప్రభుత్వం మన రాష్ట్రానికి సచివాలయ వ్యవస్థను, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి మన పేద ప్రజల కుటుంబాల దగ్గరికి ఇటువంటి దళారీ వ్యవస్థ లేకుండా డైరెక్ట్‌గా నగదు బదిలీ పథకం ద్వారా రహ్మత్ నగర్ సచివాలయం పరిధిలో కుటుంబాల బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. సమావేశం తదనంతరం వైసీపీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు, ఇన్చార్జులు జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీ జెండా ఆవిష్కరించారు.

ఇండియా కూటమితో రాజకీయ సునామీ

విశాలాంధ్ర – ఆదోని రూరల్ : దేశంలో ఐదు రాష్ట్రాలలో జరిగిన సాదరణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని,ఇండియా కూటమితో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంతప్ప దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ గ్రాఫ్ పడిపోయిందని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రతో గ్రాఫ్ బీభత్సంగా పుంజుకునిందని,త్వరలో రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమితో అత్యధిక మెజార్టీతో రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఖాయమనే ఆశ వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ,అమిత్ షా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. చతిస్గడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్,మిజోరం, తెలంగాణ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీతో సాధించి ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకోబోతున్నామని అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ అనాలోచిత, అపరిపక్వవత నిర్ణయాలతో తిరోగమనంలో పయనిస్తుందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని సామాన్య ప్రజలు కొనలేక తినలేక పేదరికంతో అర్థాకలితో అలమటిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ మోడీ ప్రభుత్వం నిరుద్యోగ వ్యవస్థను పెంచి పోషిస్తూ పేదరికాన్ని శాపంగా మార్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలంగాణలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించి డిసెంబర్ 9న ప్రభుత్వ ఏర్పాటు చేసుకోబోతుందని ఘంటపరంగ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని విజయదుందుభి ప్రయోగిస్తుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్ దోక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ కార్యదర్శి సాయినాథ్,యువజన అధ్యక్షుడు దేవి శెట్టి వీరేష్, శ్రీనిత్,ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు సుంకన్న, మాణిక్యరాజు పాల్గొన్నారు.

గొడెగనూరులో వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర –చాగలమర్రి : మండల పరిధిలోని గొడిగనూరులో శుక్రవారం సర్పంచ్ సంజీవరాయుడు అధ్యక్షతన గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి మాట్లాడుతూ రబి పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు ప్రారంభించడం జరిగింది. రబి పంటలు సాగు చేసిన రైతులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.అదే విధంగా వాతవరణ కేంద్రం సూచన మేరకు 4–5 తేదీల్లో తూఫాను ప్రభావం ఉన్నందున కళ్ళాల్లో ఉన్న ధాన్యం, కోతకు వచ్చిన మినుము, వరి పంటకు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. పి.ఎం.కిసాన్ సంబంధించి ఇంక ఎవరైన ఈ కె.వై.సి, ఎన్.పి.సి.ఐ మ్యాపింగ్ కాని వారు నెలాఖలోపు చేయించుకోని యెడల వారికి రాబోవు పిఎమ్ కిసాన్ నగదు జమ కాదన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: స్థానిక బీసీ కాలనీలో చేపట్టిన నాలుగవ అంగన్వాడి కేంద్రంలో బండ పరుపు, మురికి కాలువ నిర్మాణం పనులను ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదే కాలనీలో కాలువ నిర్మాణం, అంగన్వాడీ కేంద్రంలో దెబ్బతిన్న బండపరుపు స్థానంలో కొత్తగా బండలు వేయించేందుకు, రంగులు వేసేందుకు మండల పరిషత్ నిధుల నుండి రూ.4.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నిర్మాణం పనులు నాణ్యత పరిమాణాలతో పూర్తి చేయడంతో కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నర్సిపల్లి సర్పంచ్ గురుప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ మైనార్టీ, బీసీ నాయకులు



విశాలాంధ్ర– జూపాడుబంగ్లా: మండలంలోని తరిగొపుల వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం మాజీ సర్పంచ్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మందడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తరిగోపులకు చెందిన వైసీపీ మైనార్టీ, బీసీ నాయకులు నేత ఒట్టు శ్రీరాములు, బోయ నాగేశ్వరరావు, నాయుడు, షేక్ ఫకురుల్ల, ముత్తు జావలి మహబూబ్ బాషా, ఉస్మాన్‌భాష, అనిల్ కుమార్, ఇర్ఫాన్‌భాష, వీరితోపాటు పాటు 50 కుటుంబాలు బన్నూరులో నియోజకవర్గ ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గౌరు వెంకటరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీ లోని కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికలే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర –జూపాడుబంగ్లా: మండలంలోని 80 బన్నూరు గ్రామంలో టిడిపి నాయకులు అబ్దుల్ రహిమాన్, ఉస్మాన్ భాష నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డిలు హాజరై వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, గిరీశ్వర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మందడి నారాయణరెడ్డి, నాయకులు పరమేశ్వర్ రెడ్డి అశోక్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, తర్తూరు రమణారెడ్డి, శివ లింగేశ్వర్‌రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, కోట్ల ఆదినారాయణ రెడ్డి, రవికుమార్ యాదవ్ ,రవికాంత్ యాదవ్, బాబు, ఇమామ్ భాష, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.